క్లుప్తంగా

ఆణిముత్యాలుకు ప్రశంసాపత్రాలు



ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

అచ్యుతాపురం(అనకాపల్లి): విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో ప్రభుత్వ బడుల్లో ఆణిముత్యాలను తయారు చేయడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కో ఆప్షన్ జడ్పీటీసీ నర్మాల కుమార్ అన్నారు. అచ్యుతాపురం మండలంలోని దోసూరు ఉన్నత పాఠశాలలో శనివారం గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా మెడల్, నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మజా అప్పారావు, సర్పంచ్ సుజాత, హెచ్ఎం రోజా, కన్వీనర్ నేతల శ్రీను, ప్రసన్న కుమార్, గండి శ్రీదేవి, స్కూల్ కమిటీ చైర్మన్ వరలక్ష్మి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్



ఇసుక ట్రాక్టర్ సీజ్ చేస్తున్న ఎస్ఐ అలీ

మునగపాక : మండలంలోని గణపర్తి శారదానది పరివాహక ప్రాంతంలో అనధికారికంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్ఐ మహమ్మద్ ఆలీ షరీఫ్ సీజ్ చేశారు. శారదానది వద్ద ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్టు అందిన ఫిర్యాదు మేరకు ఆలీ తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఆలీ తెలిపారు.

గొడిచెర్ల వైద్యాధికారిగా మురళీకృష్ణారెడ్డి



మురళీకృష్ణారెడ్డిని అభినందిస్తున్న నాయకులు

నక్కపల్లి : గొడిచెర్ల పీహెచ్‌సీ వైద్యాధికారిగా డాక్టర్ మురళీకృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈయన మంగవరం వైద్యాధికారిగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన కిషోర్‌కి మంగవరం మంగవరం బదిలీ అయింది. శనివారం మురళి బాధ్యతలు చేపట్టారు. స్థానిక నాయకులు అభినందించారు. గతంలో ఈయన ఇక్కడ పని చేశారు.

షిర్డీ సాయి మందిరంలో 25వ వార్షికోత్సవ పూజలు



షిర్డీ సాయిబాబా మందిరంలో వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు

పాయకరావుపేట : పట్టణంలో గల దుర్గాలమ్మ చెట్టు వద్ద గల సాయిబాబా మందిరం 25వ వార్షికోత్సవ పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 24 న కాకడ హారతి, 25న దత్తహోమం , 25 న 108 కలశాలతో ఊరేగింపు కార్యక్రమాలు నిన్వహించడం జరుగుతుందన్నారు.

గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాంబిల్లి : వెంకయ్యపాలెం ప్రాథమిక పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు గురుకుల పాఠశాల ప్రవేశాలకు ఎంపికైనట్టు హెచ్ఎం సూరాడ అప్పలరాజు తెలిపారు. ఎరిపిల్లి గాయత్రి, దూడ జ్యోత్స్న, మైలపల్లి మహేశ్వరి, మైలపల్లి సీహారిక అచ్యుతాపురం గురుకుల పాఠశాలకు ఎంపికైనట్టు హెచ్ఎం తెలిపారు. ఆ విద్యార్థులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

జగనన్న సురక్షతో సమస్యల తక్షణ పరిష్కారం



వేంపాడులో సర్వే చేస్తున్న అధికారులు



మాట్లాడుతున్న నర్మాల కుమార్

నక్కపల్లి : జగనన్న సురక్ష పథకం ద్వారా సమస్యలు స్థానికంగా పరిశీలించడం జరుగుతుందని ఎంపీడీవో సీతారామరాజు అన్నారు. మండలంలో వేంపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జగనన్న ప్రభుత్వం ప్రభుత్వ జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు ఇంటింటికీ తిరిగి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వలంటీర్లు వద్ద ఉన్న మొబైల్ యాప్‌లో సమస్యలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణపత్రాలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, పింఛన్లు ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇంటింటికీ వచ్చి సర్వే చేసే అధికారుల బృందానికి ప్రజలు తమ సమస్యలను వివరించవచ్చన్నారు. జూలై 1వ తేదీ వరకు గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు. జూలై 1 నుంచి తహసీల్దార్ డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీవో, ఈఓఆర్డీ ప్రత్యేక అధికారి బృందంతో కూడిన అధికారులు గ్రామాల్లో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహిస్తారన్నారు. సర్వేలో గుర్తించిన సమస్యలను గ్రామసభలో అక్కడికక్కడే పరిష్కారం జరుగుతుందన్నారు. ఈ గ్రామసభలకు సంబంధించిన షెడ్యూల్‌ను ముందుగానే విడుదల చేయడం జరిగిందన్నారు. ఏ గ్రామంలో ఎప్పుడు గ్రామసభ నిర్వహిస్తామనేది ఆయా సచివాలయాల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అన్నిశాఖల అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో కోరారు. తహసీల్దార్ అంబేద్కర్, డిప్యూటీ తహసీల్దార్ నీరజ, ఈవోఆర్డీ వెంకటనారాయణ, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మణిరాజు, సర్పంచ్ నూకరత్నం పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందించేందుకు జగనన్న సురక్ష పథకం దోహదపడుతుందని కో ఆప్షన్ జెడ్పీటీసీ సభ్యుడు నర్మాల కుమార్ అన్నారు. అచ్యుతాపురం మండలంలోని దోసూరు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు. సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ రాజాన పద్మజ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వీఆర్‌వో లక్ష్మి పాల్గొన్నారు.

1 నుంచి జగనన్న సురక్ష

పాయకరావుపేట : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం జూలై 1 నుంచి నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎ.సాంబశివరావు తెలిపారు. మండలంలో గల 25 గ్రామ సచివాలయాల్లోను కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు కాని వారిని గుర్తించి సత్వరమే పథకాలు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని కోసం మండలంలో కార్యక్రమాలు నిర్వహించడం కోసం రెండు టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల అభివృద్ధి అధికారి ఎ.సాంబశివరావు, రెవెన్యూ డీటీ కె.నూకరాజు, గ్రామ కార్యదర్శి బీఏబీఎల్ మూర్తిలను ఒక టీమ్‌గాను, రెండవ టీమ్‌గా మండల తహసీల్దార్ కె.జయప్రకాష్, ఈవోఆర్‌డీ వై.వి. సత్యనారాయణ, వీఆర్‌వో పి.వెంకటరాజేష్‌లను నియమించడం జరిగిందన్నారు. ఈ రెండు టీమ్‌లు 25 గ్రామ సచివాలయాల్లో సమావేశాలు నిర్వహించి పథకాలు అందని అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు.జగనన్న సురక్షకు సంబంధించిన యాప్‌ను పీ.ఎల్.పురం గ్రామంలో ట్రైల్ రన్‌గా ఉపయోగించారు.

రేవు పోలవరం హైస్కూల్లో రికార్డులపై విచారణ



రేవు పోలవరం పాఠశాల

ఎస్.రాయవరం : రేవు పోలవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వివరాలు, రికార్డులు సక్రమంగా లేవన్న ఫిర్యాదు మేరకు శనివారం ఎంఈవో పాఠశాలలో విచారణ చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి. పాఠశాలలో 2019లో 10 వ తరగతి యజ్జల భారతి 10వ తరగతి పాస్ అయ్యి నేటి వరకు ఒరిజనల్ ధ్రువీకరణ పత్రం తీసుకోలేదు. రెండు రోజులు క్రితం తన సర్టిఫికెట్ కావాలని పాఠశాలకి వెళ్లి అడిగింది. వివరాలు చూడకుండా ఇప్పుడున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు అప్పటి రికార్డులు అందుబాటులో లేవని , ధ్రువీకరణ పత్రం లేదని సమాధానం ఇచ్చారు. దీంతో ఆ పూర్వ విద్యార్థి కుటుంబ సభ్యులతో కలిసి విద్యాశాఖ అధికారులను ఆశ్రయించింది. ఎంఈవో మూర్తి అప్పట్లో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు విజయ ప్రశాంతిని ఫోన్‌లో సంప్రదించారు. ఆమె అప్పట్లో ఆ విద్యార్థికి ఒరిజనల్ ధ్రువీకరణ పత్రం ఇచ్చేశామని, రికార్డులు చూడమని చెప్పారు. దీంతో ఇప్పుడు ఉపాధ్యాయులు రికార్డులు పరిశీలించే లోపే మాజీ విద్యా కమిటీ చైర్మన్ జి.నూకరత్నం వద్ద, యజ్జల భారతి ఒరిజినల్ ధ్రువీకరణ పత్రం ఉందని ఆ విద్యార్థికి అందజేశారు. విషయం గమనించిన భారతి కుటుంబ సభ్యులు, జిల్లా విద్యాశాఖ అధికారులు మంత్రి బొత్సా చాంబర్‌కి ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి ఎంఈవోను విచారణ చేపట్టాలని ఆదేశించారు. జరిగిన తతంగాన్ని పాత, ప్రస్తుత ప్రధానోపాధ్యాయుల నుంచి రాత పూర్వకంగా వివరాలు తీసుకుని ఇకపై ఇటువంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పాఠశాలలో అన్ని రికార్డులు సక్రమంగా ఉన్నట్టు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపినట్టు ఎంఈవో మూర్తి తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేస్తున్న చిక్కాల రామారావు

పాయకరావుపేట : రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, అందు కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. మండలంలో గల గోపాలపట్నం గ్రామంలో శనివారం ఆయన రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం వరి విత్తనాలు సరఫరా చేయడం, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం చేస్తున్నారన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ.13,500 జమ చేస్తున్నారన్నారు. రైతులు పండించే ధాన్యాన్ని సకాలంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతుల కోసం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నారన్నారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు, ట్రాక్టర్లు కూడా రాయితీలపై సరఫరా చేస్తుందన్నారు. అనంతరం పలువురు రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్నీరు పాపారావు, ఏఓ పి.ఆదినారాయణ, ఏపీఈవో శృతి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

టి.సిరసపల్లిలో...

మునగపాక : రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సేవలందిస్తున్నారని టి.సిరసపల్లి సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి అన్నారు. సిరసపల్లి ఆర్‌బీకేలో శనివారం రైతులకు రాయితీపై విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నామన్నారు. అధికారుల సలహాలు, సూచనలు పాటించడం ద్వారా వ్యవసాయంలో మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నారు. ఆర్‌బీకే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, వైఎస్సార్‌సీపీ నేతలు మద్దాల నాగప్పారావు, పొలమరశెట్టి నాయుడు అప్పలనాయుడు, బొడ్డేడ జగ్గారావు, పంచాయతీ కార్యదర్శి దుర్గ పాల్గొన్నారు.

పూడిమడక రోడ్డు మరమ్మతుల పట్ల హర్షం



పూడిమడక రహదారి

మునగపాక : పూడిమడక రోడ్డుకు మరమ్మతులు చేపట్టడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వినిపిస్తున్నాయి. ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనకాపల్లి జాతీయ రహదారి నుంచి అచ్యుతాపురం వరకు ఉన్న 14 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు గురైంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు అవస్థలు పడేవారు. పలు చోట్ల రోడ్డు అధ్వానంగా ఉండడంతో పలువురు అధికారుల దృష్టికి సమస్య తీసుకువచ్చారు. దీంతో ప్రస్తుతం పూడిమడక రోడ్డులో మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయి. రహదారి విస్తరణ ఆలస్యం అయినా ముందు మరమ్మతులు చేపట్టేలా చూడాలని స్పందనలో పలు ఫిర్యాదులు అందడంతో అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. మరో 45 రోజుల్లోగా రహదారి విస్తరణ ప్రారంభమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

దివ్యాంగ విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమంలో విద్యార్థులకు పరవాడకు చెందిన లూపిన్ కంపెనీ వేయి నోట్ పుస్తకాలను శనివారం అందజేసింది. లూపిన్ కంపెనీ వ్యవస్థాపకులు డాక్టర్ దేశబందు గుప్తా వర్ధంతిని పురస్కరించుకొని ప్లాంట్ హెడ్ రాజేష్ పీటా చేతుల మీదుగా అందజేశారు. హెచ్ఆర్ డీజీఎం శ్రీనివాసరావు, సీఎస్ఆర్ వెంకట్, అడ్మిన్ అనిల్, పాఠశాల వ్యవస్థాపకులు పీఎస్‌టీ పట్నాయక్, హెచ్ఎం శ్రీను పాల్గొన్నారు.

ఉద్యాన పంటలు లాభదాయకం



మాట్లాడుతున్న డాక్టర్ శర్మ

రాంబిల్లి : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ ఉద్యాన బోర్డు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.కె. శర్మ అన్నారు. హరిపురం కేవీకేలో శనివారం పథకాలపై అవగాహన సదస్సును వివరించారు. ఈ సందర్భంగా జాతీయ బోర్డు ద్వారా ఉద్యాన పంటలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను డాక్టర్ శర్మ వివరించారు. మామిడి, జీడి మామిడి, అరటి, బొప్పాయి, జామ పంటలను సాగు చేసే రైతులకు అందిస్తున్న పథకాలను వివరించారు. ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు మాట్లాడుతూ, ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే రైతులకే గాక తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే రైతులకు పథకాలు వర్తింపజేయడం అభినందనీయమన్నారు. ఉద్యాన పంటలు లాభదాయకంగా ఉంటాయన్నారు. గరిష్ట ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని ఏడీఏ రవి ప్రకాశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే హెడ్ శైలజ కుర్రా, శాస్త్రవేత్తలు రామడుగు ప్రవీణ్, బండి నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్.రాయవరం : మండలంలో పి.ధర్మవరం సబ్ స్టేషన్ పరిధిలో మెయింటెనెన్స్ పనుల కారణంగా ఆదివారం విద్యుత్ నిలిపివేస్తున్నట్టు అనకాపల్లి డిఈ కె.రాజశేఖర్ తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతులు కారణంగా పి.ధర్మవరం, గెడ్డపాలెం ఫీడర్లకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

మునగపాక: జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని డీఎల్‌డీవో మంజులావాణి కోరారు. హౌసింగ్ డే లో భాగంగా శనివారం మండలంలోని చూచుకొండ జగనన్న కాలనీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాతో పాటు ఇళ్లు నిర్మించుకునేందుకు సాయం అందజేస్తామన్నారు. ఎంపీడీవో మన్మథరావు, ఈవోఆర్డీ ఈశ్వరరావు, విద్యుత్ శాఖ ఏఈ గోపి, మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం సద్వినియోగం చేసుకోవాలి



అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

మునగపాక : ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం కార్యక్రమం దోహదపడుతుందని తహసీల్దార్ ప్రకాశరావు అన్నారు. మండల పరిషత్ హాలులో శనివారం సాయంత్రం స్పందన అర్జీదారులతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకు త్వరిగగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీఎల్‌డీవో మంజులావాణి, ఎంపీడీవో మన్మథరావు, ఎస్ఐ మహమ్మద్ ఆలీ షరీఫ్,ఈవోఆర్డీ ఈశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోషకాహార పంపిణీ



కె.వెంకటాపురంలో పోషకాహారంతో లబ్ధిదారులు

కోటవురట్ల : కె.వెంకటాపురంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషకాహార పంపిణీ చేశారు. లబ్ధిదారులకు పాలు, చిక్కీలు, గుడ్లు అందజేశారు. పోషకాహార ప్రాధాన్యం వివరించారు. ఇంట్లో లభించే పప్పులు, కూరగాయలతో పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవచ్చని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారాన్ని ఇస్తోందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు



జగనన్న కిట్‌లు అందజేస్తున్న వైస్ ఎంపీపీ లక్ష్మి

మునగపాక : విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు బోజా లక్ష్మి కోరారు. మండలంలోని చెర్లోపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం జగనన్న విద్యాకానుక కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సుదపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు పని చేస్తున్నారన్నారు.అలాగే నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పికొండ సత్యవతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, పార్టీ నేతలు నమ్మి చిరంజీవి, ప్రగడ రాజు పాల్గొన్నారు.

జగనన్న మాకు దేవుడు కన్నా ఎక్కువ..

- మా సంక్షేమం జగనన్న చలువే
- గడప గడపకు కార్యక్రమంలో ఓ లబ్ధిదారు భావోద్వేగం



జగనన్న వల్ల తన కుటుంబానికి రూ.5 లక్షలు లబ్ధి కలిగిందని చెబుతున్న మహిళ పైడికొండ

కోటవురట్ల : ×జగనన్న వల్ల మా కుటుంబం సంతోషంగా ఉంది. ఆయన అందరి క్షేమం కోరతారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని చూస్తారు. అందుకే ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. అవి మాలాంటి వారికి ఎంతో ఆసరా కల్పిస్తున్నాయి. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో మా కటుంబానికి ఎంతో మేలు జరిగింది. ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి నగదు, సంక్షేమ పథకాలతో ఈ ఏడాది రూ.5 లక్షల వరకు లబ్ధి చేకూరింది. ఆయన చలువతోనే సగౌరవంగా బతుకుతున్నామని గర్వంగా చెబుతానంటూ ఓ మహిళా భావోద్వేగానికి గురైంది. సినిమాహాలు రోడ్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్యటిస్తుండగా చింతా పైడికొండ అనే మహిళ తన మనసులోని సంతోషాన్ని వ్యక్తపరిచింది. మళ్లీ జగనన్నే సీఎం కావాలంటూ అభిలషించింది. కోటవురట్ల సచివాలయం-1 పరిధిలో రెండో రోజు శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాబూరావు ఇంటింటినీ సందర్శించి లబ్ధిదారులకు అందిన సంక్షేమాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా పైడికొండ తన కుటుంబానికి ప్రభుత్వం వల్ల కలిగిన లబ్ధిని ఎమ్మెల్యేకు వివరించింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ బిడ్డలకు బంగారు భవిష్యత్ కలగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే సీఎం కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందన్నారు. కుల వృత్తులు, చిరు వ్యాపారులు, రైతులు, విద్యార్థులు, మహిళలు ఇలా అందరి బాగోగుల కోసం సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అనంతరం పలు వీధుల్లో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కోలా వారి వీధిలో మంచినీటి కుళాయి పైపులు రోడ్డుపై నుంచి వేసేశారని, తుపాకుల గెడ్డపై కొత్తగా నిర్మించిన మినీ వంతెనకు అప్రోచ్‌గా రక్షణ గోడ నిర్మించాలని, సినిమాహాలు రోడ్డులో ప్రభుత్వ మద్యం దుకాణం వల్ల మహిళలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు, పార్టీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, ఆర్.ఎస్. నారాయణమూర్తి, శెట్టి రమణ, జవ్వాది రామకృష్ణ, శానాపతి రామునాయుడు, ఎస్.వి.రమణమూర్తి, గొల్లు చిట్టిబాబు, పైల నాని, తుమ్మలపల్లి ఆంజనేయులు, కన్నబాబు, సర్పంచులు బి.అనిల్‌కుమార్, కోసూరు అప్పారావు, కె.వరహాలబాబు, కె.శివకుమార్, ఎంపీటీసీలు పెట్ల రాంబాబు, వంగలపూడి రాంబాబు, ఉప సర్పంచ్ రాధాకృష్ణ, కో ఆప్షన్ మెంబర్ ఖుదా భాషా, మాజీ జెడ్పీటీసీ నీలేంద్రరావు, తహసీల్దారు జానకమ్మ, ఏవో చంద్రశేఖర్, డీటీ సోమశేఖర్, ఎస్ఐ నారాయణరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి

యలమంచిలి : యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ సమావేశం జరిగింది. అజెండాలోని అంశాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు ద్వారా రీసర్వేను ప్రతిష్టాత్మకంగా చేయడం గొప్ప ఆలోచన అని అన్నారు. రీ సర్వే ద్వారా పట్టణ, గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారమౌతున్నాయని, గడప గడపకు మన ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యలను జగనన్న సురక్ష పథకంలో పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని అన్నారు. యలమంచిలి ఫైర్ ఆఫీస్ కాలనీలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న లే ఔట్ ప్లానింగ్‌కు అనుమతులు మంజూరు చేయాలని తహసీల్దారు రాణీ అమ్మాజీతో చెప్పారు. మున్సిపాలిటీలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని కౌన్సిల్ సభ్యులు చైర్‌పర్సన్‌కు వివరించగా అధికారులు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు,అర్రెపు గుప్తా, తహశీల్దారు రాణి అమ్మాజీ, మున్సిపల్ కమీషనర్ వీరయ్య,టౌన్ ప్లానింగ్ అధికారిణీ శ్రీలక్ష్మి,శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు,మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది, విద్యుత్, వ్యవసాయాధికారులు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన

రాంబిల్లి: మండలంలో పలు గ్రామాల్లో గల సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సమావేశాలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి, వలంటీర్లకు అవగాహన కల్పించారు. వలంటీర్లు, గృహసారథులు ఆయా పరిధిలో ప్రజలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సూచించారు.

ఉచితంగా కుల, ఆదాయ ధ్రువపత్రాలు



జగనన్న సురక్ష యాప్‌లో వివరాలు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

ఎస్.రాయవరం : జగనన్న సురక్ష కార్యక్రమంలో విద్యార్థులు ఉచితంగా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందనున్నాయని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీపతి తెలిపారు. తిమ్మాపురం సచివాలయంలో శనివారం ప్రత్యేకాధికారి మండల అధికారులు బృందంతో పర్యటించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ, సచివాలయాలో తనిఖీ చేసి గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. గ్రామ వలంటీర్ జగనన్న సురక్ష వివరాలు నమోదు ప్రక్రియను పరిశీలించారు. జూలై 1 నుంచి గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు.

వామనావతారంలో జగన్నాథుడు



వామనావతారంలో దర్శనమిస్తున్న జగన్నాథుడు

మునగపాక: నాగులాపల్లి,మునగపాక గ్రామాల్లో సుభద్ర, బలభద్ర సమేత శ్రీ జగన్నాథస్వామి శనివారం భక్తులకు వామనావతారంలో దర్శనమిస్తున్నారు. జగన్నాథ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు ఆయా గ్రామాల్లోని జగన్నాథుని దర్శించుకొని పూజలు చేశారు.